

## బీఆర్ఎస్ జిరాక్స్ కాపీగా కాంగ్రెస్ మారింది

నారాయణపేట సభలో ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు

2లో..



మోడీ ప్రభుత్వం

## ధనవంతులదే

మోడీ సర్కార్‌పై ఖర్గే తీవ్ర విమర్శలు

2లో..

FLASH EDITION
WWW.AMMADAILY.COM
EVENING 5PM
AMMA NEWS
డిజిటల్
శుక్రవారం
10. 05. 2024



# జజ్జనకరి జనారే

# కాంగ్రెస్ గెలుపు ఖరారే

## సీతక్కకు బ్రహ్మరథం.. మంగళహారతులతో స్వాగతం

భవనాలపై నుండి పూలు జల్లిన ప్రజలు.. ఆదిలాబాద్ టౌన్ లో మెగా బైక్ ర్యాలీ

కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

మీ ఆడబిడ్డగా అడుగుతున్న చేతిగుర్తు కే ఓటెయ్యండి: మంత్రి సీతక్క

ఆదిలాబాద్ కు మహర్ధశ తెస్తా.. త్వరలోనే ఆదిలాబాద్ యూనివర్శిటీకి ఫౌండేషన్

మీ ఆడబిడ్డను ఆదరించండి: ఆత్రం సుగుణ

ఈసారి కేంద్రంలోనూ కాంగ్రెస్ సర్కారే: కంది శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్ శ్రేణులు కదంతొక్కుతున్నాయి. ఆదిలాబాద్ పట్టణంలో మెగా బైక్ ర్యాలీతో పట్టణంలోని ప్రధానవీధులన్నీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చుట్టేయగా, మంత్రి సీతక్కకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు జల్లుతూ.. దండలు వేస్తూ స్వాగతించారు. కష్టపడి పని చేసే మంత్రి మనకు దొరకడం అదృష్టమని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. లక్ష మెజార్టీ తగ్గకుండా ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీసాగింది.

అమ్మన్యూస్,ఆదిలాబాద్

2లో..